క్లుప్తంగా

ఘనంగా సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠ



ముండూరులో ప్రతిష్ఠించిన జ్ఞాన విద్యా సరస్వతి విగ్రహం

పెదవేగి : ముండూరులోని యాజ్ఞవల్క్య రాజాశ్రమంలో జ్ఞాన విద్యా సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మఠాధి పతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాసర పుణ్యక్షేత్రం తరహాలో ఇకపై ముండూరు క్షేత్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించేలా ఆశ్రమ నిర్వాహకులు ఏర్పాట్లు చేయటం జిల్లా వాసుల అదృష్టమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీఎస్ఆర్ చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రథమ పీఠాధిపతి శ్రీ చిత్స్వరూపానందగిరి స్వామి, ఏలూరు బ్రహ్మవిద్య గురుకుల మఠాధిపతి శ్రీ చిన్మయానందగిరి స్వామి, శ్రీ విశుద్ధానంద భారతి స్వామి, శ్రీ ప్రణవానంద భారతి స్వామి, శ్రీ మాత విరజానంద బ్రహ్మచారిణి పాల్గొన్నారు.

నాచుగుంట శివాలయంలో ధ్వజారోహణ



ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: భక్తుల శివనామస్మరణ, వేదమంత్రోచ్ఛరణ నడుమ శుక్రవారం నాచుగుంట శివాలయంలో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమం భక్తుల కోలాహలం నడుమ వైభవంగా నిర్వహించారు. చిట్టూరి హరిబాబు, భువనేశ్వరి దంపతులు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. నాలుగు రోజుల నుంచి ఆలయం వద్ద హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ధ్వజ స్తంభానికి గోపురం, కలశాలకు పూజలు చేశారు. 330 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ శివాలయాన్ని పునర్నిర్మించడంపై గ్రామస్తులు, పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు.

స్పందన ఫిర్యాదుపై ఆర్డీఓ విచారణ



కొవ్వలిలో స్పందన ఫిర్యాదుపై విచారణ నిర్వహిస్తున్న ఏలూరు ఆర్డీఓ ఖాజావలీ

దెందులూరు: కొవ్వలి రాజులపేటలో ప్రభుత్వ స్థలం ఆక్రమించుకుని ఇల్లు నిర్మించారని స్పందనలో ఫిర్యాదు అందడంతో ఏలూరు ఆర్డీఓ ఖాజావలీ, దెందులూరు తహసీల్దార్ ఎస్వీ నాంచారయ్య విచారణ నిర్వహించారు. ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వీఆర్వో కిషోర్ ఉన్నారు.

బెల్టుషాపుపై పోలీసుల దాడి

నిడమర్రు: నిడమర్రు మండలం బువ్వనపల్లిలో శుక్రవారం సాయంత్రం ఒక బెల్టుషాపుపై దాడిచేసి ఎం.నాగరాజును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఆర్.శ్రీను తెలిపారు. అతని వద్ద నుంచి ఏడు విస్కీ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామని, నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్సై తెలిపారు.

ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

గణపవరం: ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం మంచి సంప్రదాయమని, వారి ఉన్నతికి మనవంతు సహకారం అందించాలని గణపవరం ఎంఈవోలు పుచ్చల శేషు, గొర్రెల బాలయ్య అన్నారు. శుక్రవారం గణపవరం మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం, నర్సింహారావు జ్ఞాపకార్థం గత మార్చిలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మండల స్థాయిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. బి.యక్షితయామిని (575 మార్కులు, మొదటిస్థానం), ఎస్.సమిత (568, ద్వితీయస్థానం), బి.మేఘనను (566, తృతీయస్థానం) సత్కరించి, నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మండల యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో అభివృద్ధి పనులు

దెందులూరు: దాతలు, ఆలయ కమిటీ సంయుక్త సహకారంతో గోపన్నపాలెం కనకదుర్గమ్మవారి ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఆలయ ఉత్సవ నిర్వాహక కమిటీ బాధ్యులు కొండేటి హనుమంతు, ప్రభాకర్, తోట ప్రసాద్, ఏనుగు అచ్చారావు, ఏనుగు వెంకన్న, జోజిబాబు, తోట అచ్చారావు అన్నారు. అమ్మవారి ఆలయంలో నూతనంగా షెడ్డు, వాటర్ ప్లాంట్, ఐరన్ టేబుళ్లు, నాలుగు గేట్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. దాతలు, గ్రామస్తులు, భక్తులు అందరి సహాయ సహకారంతో ఆలయంలో భక్తులకు మౌలిక వసతుల కల్పిస్తున్నట్టు తెలిపారు.

ప్రజారోగ్య పరిరక్షణ జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

ఉంగుటూరు: ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. రాచూరు హైస్కూల్లో శుక్రవారం జగనన్న సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పీహెచ్సీ డాక్టర్ వర్మ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించిన ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు సిఫారసు చేస్తున్నారని తెలిపారు. ఈ వైద్యశిబిరం విజయవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో డా.వర్మతో పాటు కంటి వైద్య నిపుణులు డా.భవ్య, డా.ఆల్బెర్ట్, డా. ససాయి అనూష సేవలందించారు. 12 మంది రోగులను ఉన్నత శ్రేణి ఆసుపత్రులకు సిఫారసు చేశారు. 521 మంది రోగులు హాజరై వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు శిబిరంలో వైద్యసేవలందించారు.

పేదలకోసమే ఆరోగ్య సురక్ష పథకం

గణపవరం: పేదలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ పథకాన్ని అంతా వినియోగించుకుని తమ ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలని గణపవరం తహసీల్దార్ పమ్మిలక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి అన్నారు. శుక్రవారం గణపవరం మండలం అప్పనపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ నక్కా సూరి బంగారయ్య, ఉప సర్పంచ్ నూకారపు సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సేవలతో పాటు మందులు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 110 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, వైద్యాధికారులు ప్రియాంక, సంతోష్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వేంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పెదపాడు: మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. మండలంలోని వేంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బత్తుల రత్నకుమారి ప్రారంభించారు. అనంతరం శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలకు చెందిన స్టాల్స్ను పరిశీలించారు. మందులు పంపిణీ, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు వంటి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రక్త పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంఈఓ డీపీ రమణ, ఈఓ పీఆర్డీ సాధనాల సూర్యకుమార్, స్థానిక సర్పంచ్ రెడ్డియ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: రాచూరు వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు



దెందులూరు: వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది

గోపన్నపాలెంలో ఎమ్మెల్యే కొఠారు స్థల పరిశీలన



సచివాలయం-1 ఆవరణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ప్రజాప్రతినిధులు

దెందులూరు: గోపన్నపాలెంలో ఈ నెల 30న నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ సామాజిక సాధికారిక బస్సు యాత్ర, బహిరంగ సమావేశం నిర్వహించేందుకు అనువైన స్థలాలను శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పరిశీలించారు. పార్కింగ్, సభాస్థలి, ఇతర విషయాలను స్థానిక నాయకులతో చర్చించారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాద్, దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, దెందులూరు మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, ఎంపీటీసీ సభ్యులు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, మోర్ల సుబ్బారావు ఉన్నారు.

సాధారణ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి

- ఎన్నికల శంఖారావం పూరించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను విడుదల చేస్తున్న జెడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, నాయకులు

దెందులూరు: రానున్న సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయదుందుభి సాధించేలా నియోజకవర్గంలో పార్టీ శ్రేణులంతా సైనికుల్లా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో ఈ నెల 30న దెందులూరు నియోజకవర్గం గోపన్నపాలెంలో నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సమావేశం విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడారు. తొలుత ఈ సభ నుంచే అసెంబ్లీ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నానని ఆయన ప్రకటించారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి నాలుగున్నరేళ్లల్లో దెందులూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం, పథకాల అమలును ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. విద్య, వైద్యం, రైతు మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయడం సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఒక్కరికే చెల్లిందన్నారు. గత ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేసిన వైఎస్సార్ సీపీ శ్రేణులకు, దెందులూరు నియోజవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానన్నారు. సమన్వయం, ప్రణాళికతో విజయమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ శ్రేణులంతా విజయానికి కృషి చేయాలన్నారు. ఈ నెల 30న వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సమావేశానికి నియోజకవర్గ ప్రజలు హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏపీ ఆయిల్ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం బస్సు యాత్ర పోస్టర్లను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్పర్సన్, ప్రజాప్రతినిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, వైస్ చైర్మన్కాటి సుధాకర్, జెడ్పీవైస్ చైర్మన్ పీ. విజయ్బాబు, జెడ్పీటీసీలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, మండలి సరస్వతి కొండలరావు, ఎంపీపీలు బత్తుల రత్నకుమారి, తాతా రమ్యశ్రీ, పెన్మెత్స శ్రీనివాసరాజు, పార్టీ మండల అధ్యక్షుడు జానంపేట బాబు, కామిరెడ్డి నాని, తేరా ఆనంద్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడివేదకుమారి, మేకా లక్ష్మణరావు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వైఎస్సార్ సీపీ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా ప్రదర్శన



బీఎల్వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు వెంకటరమణ

ఉంగుటూరు: ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రదర్శిస్తున్న ఓటర్ల జాబితాను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని తహసీల్దారు వెంకటరమణ సూచించారు. శుక్రవారం ఉంగుటూరులో బీఎవ్వోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ శనివారం నుంచి వెల్లడించిన జాబితాను ప్రతి ఓటరు చూసుకోవాలన్నారు. ఓటు లేకపోతే బీఎల్వోకి ఫిర్యాదుచేసి ఓటు కోసం దరకాస్తు చేసుకోవాలన్నారు. డిసెంబరు 9వ తేదీ వరకు ఈ అవకాశం ఉందని తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో, ఆయా గ్రామ వీఆర్వోల ద్వారా ఓటు నమోదు, చేర్పులు, మార్పులు చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయకుడు సాయిరమేష్, వీఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

భీమడోలు మండలంలో 51,381 మంది ఓటర్లు

భీమడోలు: రాష్ట్ర ఎన్నికల కమిషన్ శుక్రవారం ముసాయిదా ఓటర్ల జాబితాలను విడుదల చేసిందని భీమడోలు తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ తెలిపారు. మండల వ్యాప్తంగా 53 పోలింగ్ కేంద్రాల్లో 51,381 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో పురుషులు 25,189 మంది, స్త్రీలు 26,192 మంది ఉన్నారని తెలిపారు. మండలంలో పురుషుల కన్నా మహిళలు 1,003 మంది అధికంగా ఉన్నారు. గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో అభ్యంతరాలు, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించిందన్నారు. ఈనెల 27వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు గడువు ఉందన్నారు. జనవరి 5న తుది జాబితాలను ప్రదర్శిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కొత్తగా చేరే ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు, పేర్లు, ఇతర అభ్యంతరాలుంటే గ్రామసభల్లో తెలియజేయాలని ఆమె పేర్కొన్నారు.

వైభవంగా అమ్మవార్ల ఊరేగింపు



గణపవరం: కనకదుర్గ అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం



భీమడోలు: అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

గణపవరం: దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా గణపవరం మండలంలో పలు గ్రామాల్లో అమ్మవార్ల ఊరేగింపు, అన్నసమారాధన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గణపవరంలోని కంచికామాక్షి అమ్మవారు, సరిపల్లె కనకదుర్గ అమ్మవారు, చినరామచంద్రపురంలోని కనకదుర్గమ్మ అమ్మవారు, అర్ధవరం, పిప్పర, చిలకంపాడు, కొండేపాడు తదితర గ్రామాల్లో అమ్మవార్ల ఊరేగింపు అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. బువ్వనపల్లి వడలమ్మ అమ్మవారి ఆలయం వద్ద కమిటీ చైర్మన్ సంకు పుల్లయ్య ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. శ్రీచక్రధారిణి అమ్మవారిని బ్యాండు మేళాలు, గరగల నృత్యాలు, తీన్మార్ వాయిద్యాలతో ఊరేగించారు.

చల్లాలమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన

ఉంగుటూరు: దేవీ శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం గ్రామదేవత చల్లాలమ్మ ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ దూసనపూడి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు, వైఎస్సార్ సీపీ నాయకులు దొంతంశెట్టి సత్యనారాయణ, పెనుగొండ సూర్యచంద్రరావు, ఎంపీటీసీ సభ్యుడు సందక రాంబాబు, పత్తిపాటి దుర్గం, రంగు వేంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధనలు

భీమడోలు: మండల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసిన నేపథ్యంలో శుక్రవారం పలు గ్రామాల్లో భారీ అన్న సమారాధనలు జరిగాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భీమడోలు జంక్షన్లో శారదాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని అన్న సమారాధన నిర్వహించారు. భీమడోలు, పోలసానిపల్లి, సూరప్పగూడెం, పాతూరు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎం.గోవిందరెడ్డి, నిర్వాహకులు కాపల్లి హరినాథరాజు, కార్యదర్శి బి.వెంకటరమణ, పెద్దలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా విడుదల

దెందులూరు: భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన నూతన ఓటర్ల జాబితాను శుక్రవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ విడుదల చేశారు. నూతన ఓటర్ల జాబితాను బీఎల్ఓలకు అందజేశారు. నియోజకవర్గంలో అన్ని పోలింగ్ స్టేషన్లల్లో నూతన జాబితాను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్వీ నాంచారయ్య తదితరులున్నారు.

పంట నమోదు జాబితా ప్రదర్శన

పెదపాడు: రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు జాబితాలను ప్రదర్శిస్తున్నట్టు పెదపాడు మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్కుమార్ తెలిపారు. పెదపాడు మండలంలోని తోటగూడెంలో సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం పంట నమోదు జాబితాలోని పేర్లు చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో వీఆర్వో మురళీ, మాజీ సర్పంచ్ పాండురంగారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ అజయ్ పాల్గొన్నారు.

దెందులూరు సర్పంచ్కు కలెక్టర్ నోటీసు

దెందులూరు: దెందులూరు సర్పంచ్ తోట ఏసమ్మకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శుక్రవారం రెండవ సారి నోటీసులు జారీ చేశారు. టీడీపీకి చెందిన సర్పంచ్ తోట ఏసమ్మ, గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీ పరిధిలోని కోటి రూపాయలకుపైగా నిధులు దుర్వినియోగం చేశారని చిలికి శేఖర్ జగనన్నకు చెబుదాంలో అందించిన ఫిర్యాదుపై జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ విచారణ నిర్వహించి నిధుల దుర్వినియోగం వాస్తవమేనని నిర్ధారించి కలెక్టర్కు ఈ-ఫైల్ విధానంలో అందించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన నేపథ్యంలో చెక్ పవర్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని కలెక్టర్ మొదటి సారి ఇచ్చిన నోటీసుకు సర్పంచ్ ఏసమ్మ తనకు ఈ విషయం తెలియదని, ఏడవ తరగతి వరకూ చదువుకోవడంతో అంతా కార్యదర్శి చూసుకున్నారని వివరణ ఇచ్చారని డీపీఓ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు రెండు విడతలుగా పంచాయతీరాజ్ చట్టం, సర్పంచుల విధులు, పంచాయతీ తీర్మానాలు, నిబంధనలపై శిక్షణనిచ్చామని డీపీవో తెలిపారు. దెందులూరు గ్రామ పంచాయతీ నిధులు సుమారు కోటి రూపాయలకుపైగా దుర్వినియోగమయ్యాయని, సర్పంచ్ చెక్ పవర్ రద్దు, పంచాయతీకి దుర్వినియోగమైన సొమ్ము రికవరీ ద్వారా జమ చేయించడంతోపాటు కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని డీపీఓ వివరించారు.

కోటి శివలింగాల అభిషేక మహోత్సవం

దెందులూరు: స్థానిక బీఆర్డీ నర్సింగ్ కళాశాలలో ఈ నెల 28 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు శివలింగాలు తయారు చేస్తామని దెందులూరు రామదండు కమిటీ తెలిపింది. కోటి శివలింగాల అభిషేక మహోత్సవం సందర్భంగా చిన్న శివలింగాలను తయారు చేస్తున్నామని, ఆసక్తి కలవారు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని నూకరాజు శుక్రవారం తెలిపారు.

ట్రాఫిక్పై అవగాహన పెంచుకోవాలి



పినకడిమిలో ట్రాఫిక్ నిబంధనలపై ఎన్సీసీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రసాద్

పెదవేగి : ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఏలూరు ట్రాఫిక్ సీఐ కేవీప ప్రసాద్ అన్నారు. స్థానిక పినకడిమి గ్రామంలోని సెయింట్ విన్సెంట్ డీపాల్ కళాశాల్లో నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాంప్లో దాదాపు 580 ఎన్సీసీ క్యాడెట్లకు 10 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎన్సీసీ విద్యార్థులకు ట్రాఫిక్పై అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కేవీప ప్రసాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ దీనిని అనుసరించి విద్యార్థులకు మంచి అవగాహన అందించారు. 19ఎ బీఎస్ ఎన్సీసీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సౌరబ్ ముఖర్జి మాట్లాడుతూ విద్యార్థులు డ్రైవింగ్ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్యాంపులో కార్యాలయ పర్యవేక్షణాధికారి ఎం కొండమ్మ, పీఐ సిబ్బంది, ఎన్సీసీ ఆఫీసర్స్, ఏఎన్ఓ ఎస్ అనంత, ప్రకాష్, ప్రసన్నకుమార్, భానుశ్రీ పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలు



దెందులూరులో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో మాట్లాడుతున్న మేనేజర్ నాగార్జున

దెందులూరు: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తోందని వినియోగదారులు మేనేజర్ నాగార్జున, క్యాషియర్ ఉప్పలపాటి రామకృష్ణ అన్నారు. శుక్రవారం బ్యాంకులో నిర్వహించిన సమావేశంలో మేనేజర్ మాట్లాడుతూ నాలుగేళ్ల లోపు ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తే 8.1 శాతం వడ్డీ, 60 ఏళ్లు పైబడిన వారు డిపాజిట్ చేస్తే 8.6 శాతం వడ్డీ ఇస్తామన్నారు. రైతులు వ్యవసాయం కోసం తమ బ్యాంకులో ఎలాంటి తనఖా లేకుండా అర్హత ఆధారంగా రూ. 3 లక్షల వరకు పంట రుణాలు ఇస్తామన్నారు. ఖాతాదారులు రూ. వెయ్యి చెల్లిస్తే ఆ వ్యక్తికి ప్రమాదం జరిగితే సంవత్సర కాల పరిమితిలో రూ. 20 లక్షల ప్రమాద బీమా నగదు అందిస్తామన్నారు. బ్యాంకులో ఇప్పటి వరకు రూ. 1.35 కోట్ల ఫిక్స్డ్ డిపాజిట్లు సేకరించామన్నారు. రైతులకు రూ. 3.75 కోట్ల రుణాలు అందించామని మేనేజర్ వివరించారు.

మద్యం విక్రేత అరెస్టు

భీమడోలు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని భీమడోలు పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. సూరప్పగూడెంకు చెందిన రొక్కం భాస్కరరావు ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి మద్యం బాటిళ్లు తీసుకువచ్చి తన ఇంటి వద్ద కిరాణా దుకాణంలో స్థానికులకు అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీ చేసి అతని వద్ద నుంచి 23 చీఫ్ లిక్కర్ క్వార్టర్స్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సీహెచ్ సురేష్కుమార్ తెలిపారు.

కోళ్ల వ్యర్థాల వాహనం సీజ్

పెదపాడు: గోగుంట గ్రామం వైపు కోళ్ల వ్యర్థాలతో వెళుతున్న వాహనాన్ని శుక్రవారం పెదపాడు పోలీసులు అడ్డుకున్నారు. పెదపాడు మండలంలోని గోగుంట గ్రామం వైపునకు వ్యానులో కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి వాహనాన్ని సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. చేపల చెరువు యజమానితో పాటు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్టు వారు తెలిపారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): స్టార్టప్ ఇండియా పథకం కింద ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ నుంచి ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు లబ్ధిదారులను గుర్తించి, వారికి ఆయా రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేశ్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో యువ కేంద్రాలు ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యం తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు జిల్లాలో ఇప్పటివరకు 547 పంచాయతీల నుంచి 482 మంది యువతను గుర్తించామని చెప్పారు. ఈ విషయంలో ఇప్పటికే చొరవ తీసుకున్న డీపీఓను కలెక్టర్ అభినందించారు. మరింత మంది యువతను గుర్తించాలన్నారు.

ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలకు రూ.23.30 లక్షల రాయితీ

సింగిల్ డెస్క్ పోర్టల్ కింద వివిధ పరిశ్రమల ఏర్పాటుకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 180 దరఖాస్తులురాగా, వీటిలో 172 ఆమోదం పొందాయని, మరో అయిదు నిర్దిష్ట కాల పరిమితి పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం కింద పెట్టుబడి రాయితీ, విద్యుత్ రాయితీ, సేల్స్ టాక్స్ రాయితీ కింద రూ 23.30 లక్షల రాయితీ సొమ్మును ఏడుగురు ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలకు మంజూరుకు సమావేశం ఆమోదించింది. పీఎంఈజీపీకి సంబంధించి లబ్ధిదారులకు జాప్యం లేకుండా త్వరితగతిన బ్యాంకర్లు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల స్థాపనపై లభించే ప్రోత్సాహకాలు, అనుమతుల మంజూరు మొదలగు విధి విధానాలపై జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రచురించిన అవగాహన బ్రోచర్లలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ విడుదల చేశారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం జె.నాగరాజా, డిప్యూటీ డైరెక్టర్ పి.ఏసుదాసు, సిక్కి ప్రతినిధి నారాయణస్వామి, టిక్కీ ప్రతినిధి కె.రాజేంద్ర బాబు, ఏపీఐఐసీ జెడ్ కె.బాబ్జి, ఏపీడీసీఎల్ ఎస్ఈ సాల్మన్రాజు, డీపీఓ టి.విశ్వనాథ శ్రీనివాస్, ఎల్డీఎం నీలాద్రి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కె.వెంకటేశ్వర్లు, సోషల్ వెల్ఫేర్ జేడీ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.